క్లుప్తంగా

భగవద్గీతపై ప్రచారం



నరసాపురంలో ప్రచారం చేస్తున్న సభ్యులు

రామసముద్రం: ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలపై మండలంలోని ఊలపాడు, అరికెల, రాగిమాకులపల్లి పంచాయతీల్లో సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, దుత్తలూరు ఇందూ జ్ఞాన వేదిక సభ్యుల ఆధ్వర్యంలో జీవాత్మ, ఆత్మ, పరమాత్మ వివరమే భగవద్గీత జ్ఞానమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, సుధాకర్, పెంచలరత్నం, నాగమ్మ, మల్లీశ్వరి, నాగరాజు, వెంకటసుబ్బమ్మ, రమణయ్య, రత్తమ్మ, రమణమ్మ, మధుప్రియ, కొండారెడ్డి, పెద్దకొండారెడ్డి, మమత పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం లేక ఇక్కట్లు

పెద్దతిప్పసముద్రం: మండలంలో 20 గ్రామ పంచాయతీలున్నా ఒక్క ఆధార్ కేంద్రం కూడా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. రెండు నెలల క్రితం వరకూ మండలంలో ఆధార్ కేంద్రం ఉండేది. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేసే సిబ్బంది ఆధార్ కేంద్రం నిర్వహణ చూసుకునేవారు. ఇటీవల జరిగిన సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో భాగంగా డిజిటల్ అసిస్టెంట్ మరో మండలానికి బదిలీ కావడంతో ఆధార్ వ్యవస్థకు తిలోదకాలు పలికారు. దీంతో ప్రజలు, విద్యార్థులు, ఆధార్ నమోదు, మార్పులు, చేర్పుల కోసం పక్క మండలాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు ప్రజా అవసరాలను గుర్తించి ఆధార్ కేంద్రం నిర్వహణకు చొరవ చూపాలని కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సత్కారం



చింతలను సన్మానిస్తున్న నాయకులు

పీలేరు రూరల్: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని పీలేరు వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. వాల్మీకిపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయనను కలిసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సూచన మేరకు గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు షాకీర్, కాలనీ చిన్న, ఉబేదుల్లా, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డు కుటుంబానికి సాయం



సాయం అందజేస్తున్న డాక్టర్ కోటేశ్వరి

మదనపల్లె రూరల్: అనారోగ్యంతో ఇటీవల మరణించిన ప్రభుత్వ ఆస్పత్రి సెక్యూరిటీ గార్డు నాగేశ్వరరావు కుటుంబానికి వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.కోటేశ్వరి, సూపరింటెండెంట్ రమేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజు, ఆస్పత్రి సిబ్బంది సోమవారం ఆర్థికసాయం అందజేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని 108, 104, పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, నర్సింగ్, వైద్య సిబ్బంది కలిసి సేకరించిన రూ.66,700 నాగేశ్వరరావు తల్లి లక్ష్మీదేవికి అందజేశారు. మానసిక వైద్యురాలు డాక్టర్.రాధిక అదనంగా రూ.5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, రమేష్‌బాబు, శంకరప్ప, తులసీ తదితరులు పాల్గొన్నారు.

కోలాటం.. గజ్జె పూజ మహోత్సవం



మొలకవారిపల్లెలో కోలాటం గజ్జెపూజ కార్యక్రమంలో కళాకారులు

కురబలకోట: సాంప్రదాయ కళలకు ప్రాధాన్యతనిస్తూ కోలాటం శిక్షణ విజయవంతంగా ముగిసిన సందర్భంగా మండలంలోని మొలకవారిపల్లెలో గజ్జె పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలతో పూజా కార్యక్రమం నిర్వహించి రాత్రంతా కోలాటం నిర్వహించారు. కళాకారులు ప్రత్యేక దుస్తులతో ఆకట్టుకున్నారు. వివిధ రకాల అడుగులు, పల్లవులతో కూడిన పాటలతో ఆడిపాడారు. చిన్న, పెద్దలంతా పాల్గొని గురువు వెంకటేష్‌ను సత్కరించారు. భక్తి భావనను వ్యక్తపరిచారు. కోలాటంలో అద్భుత నృత్యం చూపరులను మంత్రముగ్ధులను చేసింది. కళాకారులు గ్రామస్థుల మన్ననలు చూరగొన్నారు. కోలాటం తెలుగు జానపద సంస్కృతికి చిహ్నమని, అనాదిగా వస్తున్న సాంప్రదాయ కళలను కాపాడుకోవాలని గురువు వెంకటేష్ ఈ సందర్భంగా కోరారు. కోలాటం కర్రల చప్పుళ్లతో ఆట పాటలతో కళాకారులు విశేషంగా ఆకట్టుకున్నారు. పరిసర గ్రామాల వారు చూసి తరించారు.

చదువుల తల్లి.. సరస్వతీదేవి



సరస్వతీదేవిగా చౌడేశ్వరీదేవి



కేవీపల్లె: విరుపాక్షమ్మకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మదనపల్లె సిటీ: శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం మూల నక్షత్రం (అమ్మవారి జన్మ నక్షత్రం) కావడంతో సరస్వతీదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. చిన్నపిల్లలు జ్ఞానాన్ని ప్రసాదించు స్వామీ.. అంటూ వేడుకున్నారు. స్థానిక వాసవీభవన్‌వీధిలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఉదయం అభిషేకాలు, హోమాలు నిర్వహించారు.క దిరిరోడ్డు, రెడ్డీస్‌కాలనీ, నీరుగట్టువారిపల్లెకు చెందిన మహిళలు సారెను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిశాలలో అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. సేలం కళాకారులు అమ్మవార్లను ప్రత్యేక అలంకరించారు. ప్రియదత్త ఈవెంట్స్ సింహ వాహినిపై అమ్మవారి బొమ్మల కొలువు భక్తులకు ఆకట్టుకుంది. చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పి.ఓం ప్రకాష్, సతీష్, గిరిధర్, రాజేష్, ప్రవీణ్, మహేష్ పాల్గొన్నారు. స్థానిక దేవళంవీధిలోని సోమేశ్వర స్వామి ఆలయంలో లలితాత్రిపుర సుందరీదేవిని సరస్వతిదేవిగా అలంకచించారు. స్థానిక నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరీ ఆలయంలో అర్చకులు అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అమ్మవారిని సరస్వతిదేవిగా అలంకరించారు. వీవర్స్‌కాలనీ మహిళలు భక్తులకు పసుపు, కంకుమ, గాజులు అందజేశారు. తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లె నియోజకవర్గాల్లోని ఆలయాల్లో సర్వతీదేవిగా అలంకరించి పూజలు జరిపారు. అన్నదానం చేశారు.



లలితాత్రిపురసుందరిదేవికి ప్రత్యేక అలంకరణ



వాల్మీకిపురంలో వారాహిదేవిగా కామేశ్వరి



సరస్వతిదేవిగా గుడిబండ బోయకొండగంగమ్మ



కలికిరిలో సరస్వతీదేవిగా కన్యకాపరమేశ్వరి



కలికిరిలో సరస్వతీదేవిగా ఎల్లమ్మ తల్లి



బి.కొత్తకోట: సరస్వతీ అలంకరణలో దుర్గాదేవి



పెద్దతిప్పసముద్రం శివాలయంలో దుర్గామాత

కార్యకర్తలకు అండగా ఉండేందుకే డిజిటల్ బుక్

నిమ్మనపల్లె: కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా ఉండేందుకు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ తెచ్చారని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ అన్నారు. నిమ్మనపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి సోమవారం డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అరాచకాలను పార్టీ కేంద్ర కార్యాలయానికి ఆధారాలతో చేరవేసేందుకు జగనన్న ఎంచుకున్న బాణం డిజిటల్ బుక్ అన్నారు. డిజిటల్ బుక్‌లో నమోదుచేసే ప్రతి సమస్యను అధికారం చేపట్టిన వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ ఫిర్యాదులన్నింటిపై కచ్చితంగా విచారణ ఉంటుందన్నారు.



డిజిటల్ బుక్ పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న నిసార్‌అహ్మద్, నాయకులు.

ఈ కార్యక్రమంలో కొమ్మేపల్లె శ్రీనివాసులురెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, యోగానందరెడ్డి, రెడ్డిభాస్కర్, నూర్ మొహిద్దీన్‌ఖాన్, రెడ్డిశివకృష్ణ, రవితేజ, దామోదర్, మహేష్‌రెడ్డి, ఖాదర్‌బాషా, మల్లికార్జున, మౌలా, శంకర, సుధాకర తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సన్మానం



కార్మికులను సత్కరించిన నాయకులు

గుర్రంకొండ: మండలంలోని గుర్రంకొండలో పారిశుద్ధ్య కార్మికులను సోమవారం ఘనంగా సన్మానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన సేవా పక్షోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక మేజర్ పంచాయతీ కార్మికులను సత్కరించారు. అనంతరం గ్రామ సచివాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజులు, చింతిర్ల శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, రెడ్డిమునినాయుడు, రమేష్, వెంకటప్ప, రాజేష్ పాల్గొన్నారు.

మా సమస్యలను పరిష్కరించండి

మదనపల్లె రూరల్: తమ సమస్యలను పరిష్కరించండి మేడమ్ అంటూ సబ్ కలెక్టర్ చల్లా కల్యాణికి ప్రజలు వినతిపత్రం అందజేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. మగ్గం పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న తనకు బాగోగులు చూసేందుకు ఎవరూ లేరని చేనేత పెన్షన్ మంజూరు చేయాలని పట్టణంలోని నీరుగట్టువారిపల్లెకు చెందిన బల్లా లక్ష్మీదేవి విన్నవించారు. మండలం లోని వేంపల్లె గ్రామం సర్వేనెం.325/3లో 0.50 సెంట్లు భూమిని 32 ఏళ్ల కిందట కొనుగోలు చేసి, 1బీ, మ్యానువల్ పాసు పుస్తకాలు పొందానని, అధికారులు సర్వేనెం.325/2సీగా పొరపాటుగా నమోదు చేశారని బి.సుధాకర్ తెలిపారు. పాత సర్వేనెంబర్‌ను సవరించాలని విన్నవించారు. బి.కొత్తకోట మండలం గుమ్మసముద్రం ఆన్‌లైన్ 1బీ ఖాతాల్లో 2023 వరకూ ఉన్న విస్తీర్ణం రీసర్వే తర్వాత తగ్గిందని, అధికారులకు విన్నవించినా పరిష్కారం కాలేదని జెల్లా నారాయణ విన్నవించారు. వినతులను పరిశీలించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ పంపారు.



సబ్ కలెక్టర్‌కు సమస్య విన్నవిస్తున్న ప్రజలు

ఎంపీకి బెయిల్ రావడంతో సంబరాలు



మాజీ ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న నాయకులు



సంబరాలు జరుపుకొంటున్ననాయకులు



పెద్దతిప్పసముద్రంలో



మదనపల్లె: బోయకొండ ఆలయంలో పూజలు



పీలేరులో వైఎస్సార్‌సీపీ నాయకుల సంబరాలు

పీలేరు: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో వాల్మీకిపురంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో నీళ్ల భాస్కర్, అబ్దుల్ ఖలీమ్, వెంకటరమణారెడ్డి, ఉదయ్, ద్వారకనాథరెడ్డి, ఆబిద్, సురేంద్రరెడ్డి, షాకీర్, మునీర్, జనార్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సపూరా, శివారెడ్డి, నరసింహులు, రఘు, నవీన్, చలపతి, చిన్నయల్లప్ప, చంద్ర, అమీన్‌పీర్, ఖాదర్‌బాషా, జాకీర్ పాల్గొన్నారు.

మదనపల్లె: ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మదనపల్లె నియోజకవర్గ అధ్యక్షులు హర్షవర్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో చౌడేపల్లె మండలంలోని బోయకొండ ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. శరత్‌రెడ్డి, దండాల రవిచంద్రారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, హరి, అశోక్, నరేంద్ర, వెంకటరమణ, నారాయణ పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఏసీబీ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దఎత్తున టపాసులు, బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కూటమి నాయకులు కుట్రలు చేసి లిక్కర్ కేసులో అక్రమంగా 71 రోజులు నిర్బంధించినా న్యాయమే గెలిచిందని పేర్కొన్నారు. మహమ్మద్, కొట్టి మల్లికార్జున, ఖాదర్‌వలి, చంద్రశేఖర్, హరిప్రసాద్, సాదిక్, ఓబులేసు, రాజశేఖర్, మహబూబ్‌బాషా, మినీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కేవీపల్లె: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో మండలంలోని మహల్‌రాజుపల్లెలో అభిమానులు సంబరాలు జరుపుకొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బాణసంచా కాల్చి మిథున్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. లీలావతి, లక్ష్మిరెడ్డి, గుండ్లూరు సుధాకర్, సురేష్‌కుమార్‌రెడ్డి, కె.రెడ్డెప్ప, శివ, మునిరత్న, గుర్రప్ప, బాబు, గురుమూర్తి, మునీర, గణేష్, అంజి, శ్రీనివాసులు, బాలకృష్ణారెడ్డి, మదనమోహన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

కలికిరి: ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి సోమవారం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మండలంలో కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో నల్లారి తిమ్మారెడ్డి, చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, హరి, మహేంద్రరెడ్డి, నరేష్, భానుప్రకాష్, శామ్యూల్, యుగంధర్, రామచంద్ర, రఘు, గిరి, రెహమాన్ పాల్గొన్నారు. చింతపర్తిలో వైఎస్సార్‌సీపీ నాయకులు టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రజుమంలో శ్రీనివాసులు, నల్లంకి నరసింహులు, జరిపిటి మోహన్‌రెడ్డి, విజయ్, లక్ష్మీనారాయణరెడ్డి, చెంగల్‌రెడ్డి, చంద్రోఖర్, రవీంద్రారెడ్డి, గంగులప్ప పాల్గొన్నారు.

సర్టిఫికెట్ కోర్సులతో ఉద్యోగావకాశాలు

మదనపల్లె సిటీ: విద్యార్థులు సర్టిఫికేషన్ కోర్సులు చేయడం ద్వారా గ్లోబల్ లెవెల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని జెఎన్‌టీయూ కలికిరి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాల సాధనకు కష్టపడి చదవాలన్నారు. సిలబస్‌కే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్, రీసెర్చ్ మైండ్‌సెట్‌తో ముందుకుసాగితే సమాజానికి, పరిశ్రమలకు ఉపయుక్తంగా ఉంటారని తెలిపారు. డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రతికూల ఆలోచనలను తగ్గించి సానుకూల దృక్పథంతో ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు కాలేజీ ప్రత్యేకలు, శిక్షణ విధానం, పాఠ్యపుస్తకాలతో పాటు ప్రాక్టికల్ లెర్నింగ్ ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామమోహన్‌రెడ్డి, నాగమల్లారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



మెమెంటో అందిస్తున్న నాగమల్లారెడ్డి

జీఎస్టీ తగ్గింపును సద్వినియోగం చేసుకోండి



జీఎస్టీపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ సునీత

పీలేరురూరల్: కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి జీఎస్టీ రీజనల్ కార్యాలయం డిప్యూటీ కమిషనర్ సునీత అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లుకు జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నూతనంగా జీఎస్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చే యాలని కోరారు. రైతులు కొనుగోలు చేస్తున్న సామగ్రిపై జీఎస్టీ తగ్గింపు వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హబీబ్ బాషా, చిరంజీవి, శివయ్య, మల్లికార్జునరెడ్డి, నాగరాజ నాయక్, నాగభూషణం, అబీద్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

కలకడ మండలంలోని అన్ని గ్రామాలలో పాతవస్తువులపై జీఎస్టీ తగ్గించారని ఎంపీడీఓ భానుప్రసాద్ తెలిపారు. మండలంలోని కదిరాయచెర్వు, ఎనుగొండపాళ్యెం, దిగువతాండ, తదితర పంచాయతీల మహిళా సంఘం సభ్యులు, చిల్లర దుకాణదారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఎక్కువ జీఎస్టీ వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

నిమ్మనపల్లె: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందని ఎంపీడీఓ రమేష్‌బాబు అన్నారు. నిమ్మనపల్లెలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. నిత్యావసరాలు, మందులు, విడి సామగ్రి తక్కువ ధరకు అందుబాటులోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం మురళీ, సీసీలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదు

– సమన్వయకర్త నిసార్ అహ్మద్,
మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి

మదనపల్లె: అక్రమ కేసులతో వైఎస్సార్‌సీపీ నేతలను వేధిస్తున్న కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదని వైఎస్సార్‌సీపీ మదనపల్లె సమన్వయకర్త నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి అన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరవడంతో మదనపల్లెలో పార్టీ నేతలు సోమవారం వేర్వేరుగా సంబరాలు జరుపుకొన్నారు. అవెన్యూ రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద నిసార్‌అహ్మద్, నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకొన్నారు. టపాకాయలు కాల్చి జై జగన్, జై మిథున్‌రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా నిసార్‌అహ్మద్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జి.షమీంఅస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ వరపన మనూజ, వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి మాట్లాడుతూ టీడీపీకి ఆదరణ కొరవడిన పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీని బలహీనపర్చాలనే కుట్రలో భాగంగానే మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. తప్పుడు కేసుతో కూటమి ప్రభుత్వం సాధించేది ఏమీ లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మిథున్‌రెడ్డికి ప్రజల్లో ఉన్న బలం తగ్గించలేరన్నారు. కక్ష సాధింపులో భాగంగా మద్యం అక్రమ కేసులో అరెస్ట్ చేసిన కూటమి ప్రభుత్వం సాక్ష్యాలులేగని సిట్ కేసును సమర్థించుకునేందుకు పడిన తంటాలు ప్రజలకు అర్థమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూర్ ఆజం, కౌన్సిలర్లు ఖాజా, సుగుణ, పాల్ చంద్రశేఖర్, రాజేష్, రమణ, ఫర్జానారఫీ, శ్రీనివాసులు, రజని, బాలగంగాధర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, మల్లిక, బీరంగి రేవతి, శాదరరెడ్డి, వీఎస్‌రెడ్డి, రఘునాధరెడ్డి, మేరీ, వినుతాబాయి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి

కేసు వీగిపోతుంది: తిప్పారెడ్డి

ఎంపీ మిథున్‌రెడ్డిపై నమోదుచేసిన మద్యం అక్రమ కేసు సాక్ష్యాలు లేక వీగిపోవడం ఖాయమని, అప్పుడు ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి ప్రశ్నించారు. ఎంపీ మిథున్‌రెడ్డికి ఏసీబీ న్యాయస్థానం బెయిలు మంజూరు చేయడంపై వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆయన సంబరాలు జరిపారు. టపాకాయలు కాల్చి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మిథున్‌రెడ్డిలకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తిప్పారెడ్డి మాట్లాడుతూ రెడ్‌బుక్ రాజ్యాంగంలో భాగంగా అక్రమ కేసులో మిథున్‌రెడ్డిని నిర్బంధించినా నిజం ఆలస్యంగానైనా నిజం గెలుస్తుందన్నారు. రోజుకో విధంగా వేలకోట్ల స్కాం జరిగిందనే ఆరోపణలతో అక్రమంగా అరెస్టుచేసి వేధించడం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందరెడ్డి, నాగరాజరెడ్డి, సురేంద్ర, మస్తాన్‌రెడ్డి, సాయి సుధాకర్, ఎంపీటీసీ కట్టి నాగరాజరెడ్డి, నల్లచెరువు బాష, నూర్, విజయకుమార్‌నాయుడు, ఆర్టీసీవేణు, పవన్‌తేజ, బాబి పాల్గొన్నారు.